**అర్ధరాత్రి క్షమార్పణ కోరడంలోని అంతరార్థం తెలిసిన వసుమతిలాటి భారతనారి భర్తని క్షమిస్తూ క్షమిస్తూ ఎంత కాలం యిలా? ఇది అర్థంకాని ప్రశ్న!**



# ? ప్రశ్న

నందుల సుశీలాదేవి

ఆ రోజు వసుమతి మనస్సు పిల్ల తెమ్మెరలా విహరిస్తోంది—రఘురాం వచ్చి తనను....అతని....కాదు కాదు తమ ఇంటికి తన స్వప్న సీమకు తీసుకుని వెడుతున్నాడు.

సామాను సర్దుతూ తల్లి మంచీ చెడూ చెప్తున్నా వసుమతి చెవిన పెట్టడం లేదు.

బెంగగా చూస్తున్న చిట్టి తమ్ముడి చూపులను పట్టించుకొనే పరిస్థితిలో లేదామె.

యూనివర్శిటీలో వున్నప్పుడు "ఇంకా పైకి చదువుకోవాలి— రిసెర్చి చేయాలి" అనే తపన— తీరకుండానే జీవితం అందమైన మలుపు తిరిగింది.

అందగాడూ, వున్నత విద్యావంతుడూ అయిన భర్తను చూసుకొని ఆ యువతి మనస్సు పరవశించి పోతోంది.

కలల పారవశ్యంలో రఘురాంతో చేసిన

ప్రయాణం మధురిమనే నింపింది.

క్రొత్తకాపురంలోని తొలి దినాలు కొత్త కొత్త రుచులను చూపిస్తూ జీవితం నిత్య వసంతం అనే భావననిస్తూ కరగి పోతు న్నాయి.

ఓ రోజు రఘురాం ఆఫీసు నుండి హడా వుడిగా వచ్చాడు.

"వసూ! రాఘవ మనకి పార్టీ యిస్తు న్నాడు. తొందరగా వెళ్ళాలి. తయారవు" అన్నాడు.

వసుమతి తెల్లని అమెరికన్ జార్జెట్ చీర ముత్యాలసెట్టు ధరించి విచ్చిన రోజాలా భర్తముందు నిలిచింది.

షూలేస్ బిగించుకొని తలెత్తిన రఘురాం కనుబొమలు ముడి పడ్డాయి.

"భోగందానిలా ఆ వేషం ఏమిటి? ధర్మవరం చీరకట్టుకొనిరా."

ఆజ్ఞాపిస్తున్నట్లుగా అన్నాడు - శిలలా నిలబడిపోయింది వసుమతి. రఘురాం విసుగ్గా మళ్ళీ అన్నాడు.

"చెప్పింది వినబడటంలేదా? తొందరగా డ్రస్సు మార్చుకొనిరా!"

విద్యావతి అయిన ఆ యువతి మన స్సులో సహజంగా తర్కం తలెత్తింది.

"తనకు రఘురాం బ్లూడ్రస్సంటే ఇష్టం వుండదు. అయినా అతను ఆ బట్టలు వేసు కొన్నప్పుడు తాను సరిపుచ్చు కోవటం లేదా? స్వచ్ఛమైన ధవళ కాంతితో మెరిసే బట్టలంటే తనకెంతో ఇష్టం. అసలు- అయినా అంత హీనంగా ఆ పోలిక ఏమిటి? మనస్సులోని ఆలోచనలను అదిమి పెట్టి భర్త చెప్పినట్లుగా తయారయింది వసుమతి.

* * *

"వసూ! నా పర్సు ఏది?"

పువ్వులు కూజాలో అమరుస్తూ తలెత్తి అంది వసుమతి. "బీరువాలోనే వుంది."

"ఓ వంద రూపాయలు తీసి ఇవ్వు."

"పేకాటకేనా? నేనివ్వను" కొంటెగ అంది వసుమతి.

రఘురాం మొహం కఠినంగా అయింది

"నీ సంపాదనని నేనేం తగలెయ్యటం లేదుగా. నా కష్టార్జితం నా ఇష్టం."

వసుమతికి అర్థం లేని వాదనలంటే ఎప్పుడూ ఇష్టంవుండదు. ఇప్పుడూ మారు పలకలేదు. కాని ఆమె మనస్సంతా చేదు అయిపోయింది.

వున్న ఉద్యోగం వదిలేసి పెళ్ళి చేసు కొంది. భర్తతో సంసారం చేసుకొంటూ ఏదైనా పార్ట్ టైమ్ జాబ్ చేయాలనే ప్రయత్నం భర్త తిరస్కారంతో వీగి పోయింది.


ఫిబ్రవరి 1978లో విడుదల!

ధనికొండ హనుమంతరావు సంపాదకత్వంలో


ప్రమోద

పిల్లల మాస పత్రిక

విడిప్రతి రూ 1-25



వివరాలకు:
ప్రమోద, పిల్లలమాసపత్రిక
12, స్టేషన్ రోడ్డు,
మద్రాసు 600 024
ఫోన్: 420214




పోస్టుగ్రాడ్యుయేట్ అయివుండీ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని చేజేతులారా వదులుకున్నందుకు తొలిసారిగా వసుమతి మనస్సు కలుక్కుమంది.

* * *

మూతలు పడుతున్న కనురెప్పలను బలవంతంగా తెరుస్తూ కూర్చొనివుంది వసుమతి.

రాత్రి పదకొండు గంటలయినా రఘురాం ఇల్లు చేరలేదు.

ఆందోళనతో వున్న వసుమతికి పరిచితమైన స్కూటర్ శబ్దం వినిపించి తొందరగా తలుపు తీసింది.

రఘురాం వాలకంచూసి నిలువునా నిర్ఘాంత పోయింది.

"ఇంకా మెలకువగానే వున్నావా డియర్"

వసుమతి కంఠం పెగల్చుకొని అంది. "భోజనానికి రండి."

తూలిపోతున్న శరీరాన్ని స్వాధీనం చేసుకొంటూ తడబడే మాటలతో అన్నాడు రఘురాం.

"నేను భోజనం చేయను" అంతలోనే బట్టలైనా మార్చుకోకుండా మంచం మీద అస్తవ్యస్తంగా వాలిపోయాడు.

మర్నాడు ఉదయం కాఫీ కప్పు అందిస్తూ నెమ్మదిగా అంది వసుమతి.

"రాత్రి ఏ స్థితిలో వచ్చారో గుర్తుందా?"

రఘురాం తీవ్రంగా అన్నాడు.

"మగవాళ్ళన్నాక రకరకాల కంపెనీలు వుంటాయి. చదువుకొన్న దానివి. ఆ మాత్రం అర్ధం చేసుకోకపోతే ఆ డిగ్రీ ఎందుకు?"

వసుమతికి అతనిని ఏవిధంగా అర్ధం చేసుకోవాలో తెలియలేదు.

తన అలంకరణలో, అభిరుచులలో తన వ్యక్తిత్వం ఎంతవరకూ నిలుస్తోంది.

కాని అతని అలవాట్లను తను సరిపుచ్చుకోవాలి. తన చదువుకి అదే కాబోలు సార్ధకత ....

వసుమతికి తన పెళ్ళిచూపులు గుర్తుకు వచ్చాయి.

చదువయ్యాక వున్నవూళ్ళోనే ఆడపిల్లల కాలేజివుంది కదానని తను వుద్యోగంలో చేరింది.

సాయంత్రం వోనాడు యింట్లో ఒకటే హడావుడి.

రఘురాం తనతో పొడుగంటు మాట్లాడేడు.

తనకి అతనిలో నచ్చకపోయే గుణాలేమీ ఆ కాసిని క్షణాలలో కనిపించలేదు. మనిషి స్వభావం నెమ్మదిమీద తెలుస్తుంటే మనస్సంతా ముళ్ళుగుచ్చుకొంటున్నాయి.

కొన్ని రోజులు ఆమె ప్రమేయం లేకుండానే దొర్లి పోయాయి.

క్రమంగా ఆమె పరిస్థితులతో రాజీ పడుతోంది.

ఆ రోజు ఆదివారం.

పిక్చర్ అయ్యాక వసుమతిని తీసుకొని స్కూటర్ దగ్గరకు వస్తుండగా ఆ గుంపులోనుండి ఓ అమ్మాయి రఘురాంని పలకరించింది.

"ఈ మధ్య దర్శనాలే లేవు."

వసుమతి ఆమెను పరిశీలించింది.

తెల్లటి పల్చటి చీరతో కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తున్న అలంకరణతో చిత్రమైన ఆకర్షణ కల్గిస్తోంది ఆమె.

రఘురాం ముభావంగా స్కూటర్ స్టార్ట్ చేశాడు.

భోజనం దగ్గర అంది వసుమతి.

"ఆ అమ్మాయిని నాకు పరిచయం చేయలేదేం?"

"ప్రతీ అడ్డమైన వాళ్ళనీ పరిచయం చేయాలా? అయినా ముప్ఫయ్యేళ్ళు వచ్చే వరకూ ఏ మగాడూ మడికట్టుకొని కూర్చుంటాడనుకోకు."

తింటున్న అన్నంలో నీళ్ళు పోసేసి లేచి వెళ్ళిపోయాడు.

వసుమతి శిలలా కూర్చొనిపోయింది. పెళ్ళినాటికి తనకూ దరిదాపు పాతిక సంవత్సరాలు దాటేయి. తనూ అదే విధంగా ఆలోచించివుంటే? పురుషుడుకో నీతి, స్త్రీకి మరో నీతినీ శాసించే యీ సమాజంలో తన స్థానం ఏమిటి?

ఎంతో సంస్కారంతో, మనస్సుని ఎన్నో విధాల వున్నతంగా వుంచుకోవాలనీ, జీవితాన్ని ఆదర్శవంతం చేసుకోవాలనే తన ఆకాంక్ష కేవలం కల్పనగానే మిగిలిపోవాలా? లేదా భర్త వివరించే విధానం— అదే వాస్తవమా? ఎటూ తేల్చుకోలేని అయోమయంలో వసుమతివుండిపోయింది.

రోజులు యాంత్రికంగా గడుస్తున్నాయి. రకరకాల చికాకులతో వేగిపోతున్న ఆమె మనస్సుకి సారథిరాక ఎంతో ఆనందాన్నిచ్చింది.

ఉదయం ఫోన్ మోగితే రఘురాం రిసీవ్ చేసుకొని వసుమతిని పిలిచాడు.

ఆమె మనస్సు ప్రఫుల్లమయి పోయింది.

ఎంతో వుత్సాహంగా మాట్లాడి ఫోన్ పెట్టేసి భర్తతో అంది.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!




(Advt)

శుభ వార్త

నాడి ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు



డా॥ ఎన్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి

రావూస్ (ప్రోడక్ట్సు) & క్లినిక్,

చింతలబస్తి, 6-2-961, ఖైరతాబాద్.

హైదరాబాద్–500 004. (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీర బలహీనత, పూబగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి పన్నముగా నుండి ఏ మందువలన లావు కాకపోవుటగాని, అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత, మానసిక వ్యాధులు, పిట్సు, భయం, గుండెదడ, రక్త ప్రసరణ ఎక్కువ కావటం లేక తక్కువ గావడం, సర్వ విధములగు దగ్గులు, ఉబ్బసం పొత్తి కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపు నొప్పి, గ్యాస్టిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలిచేరుట, స్త్రీల ముట్టుకుట్టు నొప్పి, కుసుమవ్యాధి, (ఏ రంగైనా సరే), మూత్ర వ్యాధులు, మూలశంక, వరిబీజం, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపు నొప్పి, నడుము నొప్పి, కీళ్ళ వ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు, తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించుకాలము : ఉదయం 7 గంటల నుండి సా॥ 5 గంటల వరకు

పరీక్ష ఫీసు రు. 12/- చికిత్సకు అదనం.

ప్రతి నెల క్యాంపు : 4 వ తేదీ కర్నూలు, రవిప్రకాశ్ లాడ్జి, 5వ తేదీ : అనంతపూర్ హోటల్ సప్తగిరి, 6వ తేదీ : గుంతకల్: శ్రీలాడ్జి, 7వ తేదీ : కడప: ప్రతాప్ లాడ్జి, స్టేషన్ రోడ్, 8వ తేదీ తిరుపతి: భీమాస్ అనెక్స్ లాడ్జి, 9, 10 తేదీలు : మద్రాసు, కోమలవిలాస్, నెం-5, ప్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్, (జి. టి.), 11 వ తేదీ : నెల్లూరు రాఘవ విహార్, 12వ తేదీ గుంటూరు: ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషనురోడ్డు, 13, 14 తేదీలు : వైజాగ్, బృందావన్ లాడ్జి, డాబా గార్డెన్స్, 15, 16 తేదీలు : రాజమండ్రి, శాంతినివాస్ లాడ్జి, 17వ తేదీ : కాకినాడ: శాంతి నివాస్ లాడ్జి, (గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట), 18, 19 తేదీలు: విజయవాడ: మోడరన్ కేఫ్, గాంధీనగర్, 20వ తేదీ : వరంగల్: నటరాజ్ హోటల్, 21వ తేదీ నుండి హెడ్డాఫీసు.

SWASTIK

"సారథి అని నా క్లాసుమేట్. ఏదో పని మీద ఈ వూరు వచ్చి సాయంత్రానికి వెళ్ళిపోతాడట. మనింటికి రమ్మనమని పిలిచాను."

సారథితో ఛలోక్తులు విసుర్తూ చాలా సేపు రఘురాం మాట్లాడేడు.

సారథి వెళ్ళిపోతూ అన్నాడు.

"వసూ! నీ కాపురం ఎంతో చక్కగా వుంది. మీవంటి దంపతులను చూస్తుంటే పెళ్ళిమీద కోరిక కల్గుతుంది."

ఆ రాత్రి పక్క మీద వరగబోతూ అన్నాడు రఘురాం.

"సారథి నీకు మంచి ఫ్రెండ్ కదూ"

"అవును నాకుచాలాదగ్గర స్నేహితుడు"

రఘురాం ఒక్క విసురున ఆమెను దగ్గరకు లాక్కుంటూ అన్నాడు.

"ఎంత దగ్గర?"

వసుమతికి దుఃఖంముంచుకొనివచ్చింది. చదువుకొనే రోజుల్లో స్నేహితులుండరా? పరిచయాలు పెరగవా? అంత గిరిగీసుకొని జీవితాన్ని గడపటం సాధ్యమా? భర్త అన్న మాట ఆమెను నిలువునా కోసేస్తోంది.

అసలు సాంప్రదాయికమైన రీతిలో వివాహం చేసుకోవటం తన తప్పా?

ఓ అయిదు నిముషాల పెళ్ళి చూపులతో మనిషిని అంచనా వేసేసుకొని ధైర్యంగా జీవితాన్ని షో వ్యక్తికి అర్పించి వేయటం మాత్రం అంత సమంజసమా? ఎంత చదువుకొన్నా పెళ్ళయిన క్షణంలో భర్తకి అంకితమయిపోయి కనీసం ఆర్థిక స్వాతంత్ర్యమైనా మిగుల్చుకోకుండా ఆత్మార్పణ చేసేసుకొని తిరిగి వ్యక్తిత్వం నిలుపుకోవాలనే ఆలోచనమాత్రం ఎంత అర్థరహితం? అసలు ఈ జీవిత విధానంలో దొర్లిన అపశ్రుతి ఎక్కడ?

వసుమతి ఆలోచనలలో రాత్రి కరగిపోతోంది.

అంతలో ఆమె ఆలోచనలు చెదిరిపోయాయి. రఘురాం ఆమె గుండెల్లో తల దాచుకొంటూ అన్నాడు. "సారీ వసూ! దురుసుగా మాట్లాడేను కదూ. నన్ను క్షమించు" అర్ధరాత్రి క్షమార్పణలోని అర్థం అంతరార్థం తెలుసు వసుమతికి. ఆమె పెదవిపై చిరునవ్వు మెరిసింది. రకరకాల శారీరక, మానసిక క్లేశాలతో సతమత మయ్యే భారతనారి హృదయం తరతరాలుగా పురుషుడ్ని క్షమిస్తూనే వుంది. మరోసారీ క్షమించింది, కాని....కాని.... ఎంతకాలమని యిలా?

★

(చాలా కాలానికి కలం పట్టించిన సత్యవతిగార్కి.)